క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

చిత్తూరు కార్పొరేషన్: నగరంలో శనివారం సబ్ స్టేషన్ల నిర్వహణ నిమిత్తం విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో డీఈ శేషాద్రి తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు మార్పును గమనించాల్సిందిగా కోరారు.

నేడు తుంబపాళెంలో ఎన్నికల ప్రచారం

బంగారుపాళెం: మండలంలోని తుంబపాళెం గ్రామ పంచాయతీలో శనివారం ఉదయం 7 గంటలకు, సాయంత్రం 5 గంటలకు ఈచనేరి పల్లె పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ రామచంద్రా రెడ్డి తెలిపారు. పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయం


శైలజా చరణ్‌రెడ్డి

ఐరాల: పూతలపట్టు నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమని మహిళ, శిశు సంక్షేమ శాఖ రాయలసీయ రీజినల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమె అగరంపల్లెలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ అదనపు పరిశీలకురాలుగా నియమించిన పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను సీఎం చేసేందుకు, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేస్తానని తెలిపారు.

కోడ్‌తో అన్నా క్యాంటీన్ మూసివేత

ఐరాల: ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు అన్నా క్యాంటీన్‌ను మూసివేశారు. నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో చిన్నయ్య ఆదేశాలతో శుక్రవారం స్థానిక వారపు సంత వద్ద నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌ను ఎంపీడీఓ వెంకటేశు మూయించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను తప్పక పాటించాలని ఎంపీడీఓ సూచించారు.

పరిశుభ్రత పాటించాలి


పరిసరాలను పరిశీలిస్తున్న డాక్టర్ రవిరాజు

చిత్తూరు రూరల్: ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటించాలని ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవిరాజు అన్నారు. చిత్తూరు నగరంలోని భరత్‌నగర్‌లో శుక్రవారం ఫ్రైడే డ్రైడేను నిర్వహించారు. ఆయన అక్కడి ఇంటి పరిసరాలను పరిశీలించారు. మురుగునీటి కాలువలు, నీటి నిల్వలను చూశారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అపరిశుభ్రంగా ఉంటే కచ్చితంగా రోగాలు ముసురుకుంటాయన్నారు. ముఖ్యంగా దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రబలుతాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, సబ్‌యూనిట్ ఆఫీసర్లు రామకృష్ణ, పీరుసా హెబ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దపులి గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ



పలమనేరు: మండలంలోని మొరంలో నూతనంగా నిర్మించిన పెద్దపులి గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన, మహా కుంభాభిషేకం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద శివకోటి, అష్టబంధన ప్రతిష్ఠ, గోపుర కళశ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ మండలంలోని నాయకులతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మొరం రమేష్, సర్పంచ్ విశ్వనాథ రెడ్డి, సూపర్‌బజార్ అధ్యక్షులు సుభాష్ చంద్రబోష్, ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి, సర్పంచులు జగన్‌మోహన్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై శ్రీకృష్ణుడి చిద్విలాసం

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారికి అనుబంధంగా వెలసిన శ్రీకృష్ణ స్వామివారు అమ్మవార్లతో కలసి శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. స్వామివారి జన్మనక్షత్రం రోహిణి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్యకైంకర్యాలను చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయంత్రం శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు బంగారు తిరుచ్చిపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ గోపీనాథ్, ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్చితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వానికే ప్రజల మద్దతు

- ఎంపీ రెడ్డెప్ప, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్


బంగారుపాళెం: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి

బంగారుపాళెం: లంచాలు, వివక్షకు తావులేకుండా విప్లవాత్మక మార్పులు, సంస్కరణతో పేదల ఆకాంక్షకు అనుగుణంగా గొప్ప పాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రజలు కోరుకుంటున్నట్లు ఎంపీ రెడ్డెప్ప, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని నల్లంగాడు గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లంగాడు, దళితవాడ, నల్లంగాడు కోటూరు, దళితవాడ గ్రామాల్లో పార్టీ నాయకులతో కలసి ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తమకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పార్టీలు, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. జగనన్న చెప్పిన హామీలన్నీ నెరవేర్చారని గుర్తు చేశారు. 59 నెలల పాలనలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి సంక్షేమ పాలన అందించారని పేర్కొన్నారు. విద్య ఆరోగ్యానికి పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలను ఆధునీకరించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందిస్తున్నారన్నారు. గ్రామాల్లో పేదల ఇంటి ముంగిటకు వైద్య సేవలు తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. గతంలో పేదలకు జబ్బుచేస్తే అష్టకష్టాలు పడి మండల కేంద్రాల్లోని ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేసుకోవాల్సిన పరిస్థితులన్నారు. జగనన్న పాలనలో అందుకు భిన్నంగా ప్రజలకు సేవలు అందుతున్నాయని చెప్పారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు, రైతులకు గ్రామాల్లోనే మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వలంటీర్ల వ్యవస్థను తప్పుబట్టిన చంద్రబాబు రాజకీయ ప్రయోజనాలకోసం అదే వలంటీర్లపై ప్రేమ ఒలకబోస్తున్నాడని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే వలంటీర్లకు రూ.10 వేలు జీతం ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వలంటీర్లు అవ్వాతాతలకు ఇంటివద్దకు వెళ్లి పింఛన్లను అందించరాదని తన అనుచరులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి అడ్డుకున్న వ్యక్తి చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. మాటలకు చేతలకు పొంతనలేని బాబు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

సీఎం జగన్ మహిళల పక్షపాతి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి కొనియాడారు. మహిళలకు పెద్దపీట వేసి వారిని అన్ని విధాలా అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మహిళల ఖాతాల్లోనే జమ చేసి వారిని గౌరవిస్తున్నట్లు తెలిపారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ ప్రభుత్వమే మళ్లీ రావాలంటూ ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జగనన్ననే మళ్లీ రాష్ట్రానికి సీఎంగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ ధనుంజయరావు, ఉప సర్పంచ్ శంకర, మాజీ సర్పంచ్‌లు థామస్, గోవిందరాజులు, ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ ఉషశ్రీ, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కృపాసాగర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ పాలాక్షిరెడ్డి, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మొగిలీశ్వర్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతిరాజు, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు నాగరాజ, మండల యూత్ అధ్యక్షుడు జగదీష్, మైనారిటీ నాయకుడు ముబారక్, రైతు సంఘం నాయకులు రమేష్, సుధాకర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, పార్లమెంటరీ కార్యదర్శి ఆర్‌కే రఘు, మండల సేవాదళ్ అధ్యక్షుడు ప్రకాష్‌గౌడు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు శైలేష్, సోషియల్ మీడియా కో–ఆర్డినేటర్ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి


స్థానికులతో మాట్లాడుతున్న విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: సంక్షేమ సారధికి మళ్లీ పట్టం గట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి అన్నారు. పంట్రాంపల్లె పరిసర ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. తనకు ఓటు వేసి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని జగనన్న నాయకత్వంలో అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను గుర్తు పెట్టుకొని వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. నిజం చెబితే చంద్రబాబు తల పగిలిపోతుందన్న శాపం ఉందని అందుకే అబద్ధాలు ఆడి బతికేస్తున్నాడని విమర్శించారు. కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానజగదీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, కార్పొరేటర్ రెడ్డెప్ప, నాయకులు గోపి, అమర, శివారెడ్డి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండి


ఎన్నికల ప్రచారంలో విజయానందరెడ్డి

గుడిపాల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే మళ్లీ ఓటువేసి, మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, అధికారంలోకి తీసుకురావాలని చిత్తూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి అన్నారు. వెప్పాలమానుచేను పంచాయతీలో శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక సర్పంచ్ గోపి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ అయిదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తపన అని, ఆ దిశగా ఆయన అనేకానేక సంస్కరణలు చేపట్టడంతో పాటు, మరెన్నో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం అమలులోని సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ఇదే సంతోషం ఉండాలంటే వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఓటు తనకు, ఎంపీ ఓటు రెడ్డెప్పకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు జనార్ధన్, వైఎస్సార్‌సీపీ నాయకులు రజినీకాంత్, మధుసూదన్‌రాయల్, మధుసూదన్‌రెడ్డి, మణి, చిట్టిబాబు, మొగిలిరెడ్డి, రెడ్డెప్ప, యోవాన్, క్రిష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సంపత్, కారిమేఘన్, శిలంబరసన్, రమేష్, ప్రసాద్‌గౌడ్, రవియాదవ్, రవీంద్రారెడ్డి తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన అవసరం


మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య కార్యదర్శులు

చిత్తూరు అర్బన్: ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ యంత్రాంగం వడదెబ్బపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కమిషనర్ ఆదేశాలతో కార్పొరేషన్‌లోని పలు వార్డుల్లో ఆరోగ్య కార్యదర్శులచే శుక్రవారం వడదెబ్బ, లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎన్‌ఎంలు సూచించారు. ప్రధానంగా మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలో ఆరు బయట పనులు చేయొద్దన్నారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు పగటి సమయం వీలైనంతవరకు ఇళ్లలోనే ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, పనులు నీడలో చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఓఆర్‌ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలన్నారు. వడదెబ్బ లక్షణాలపై అవగాహన కల్పించారు. మెప్మా సీఎంఎం గోపి, ఏఎన్‌ఎం సునిత, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి


తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి

పూతలపట్టు: కేంద్ర ఎన్నికల కమిషన్ నియమావళిని మండల ప్రజలు తప్పక పాటించాలని తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉండడం వల్ల మండల పరిధిలో ఎటువంటి కార్యక్రమాలు జరిపిన అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. గంగజాతర్లు, ఊరేగింపులు, సమావేశాలు, సభలు, పంపిణీ కార్యక్రమాలు, ధర్నాలు వంటి వాటికి తప్పనిసరిగా రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముందస్తు అనుమతి లేకుండా నిర్వాహక కమిటీలు, నిర్వాహకులు జాతర చాటింపులు, ప్రచారాలు గానీ చేయకూడదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల పరిధిలోని ప్రజలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం


పెద్దిశెట్టిపల్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

చిత్తూరు రూరల్: పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యమని జెడ్పీటీసీ ఎం.ఎస్ బాబునాయుడు అన్నారు. చిత్తూరు మండలంలోని పెద్దిశెట్టిపల్లి పంచాయతీలో శుక్రవారం మండల నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సేవలను ప్రజలకు వివరించారు. ప్రచార కరపత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సీఎం ముందడుగు వేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పక్కాగా అమలు చేశారన్నారు. వీటిని పేదలు సద్వినియోగం చేసుకుని జీవనోపాధికి బాటలు వేసుకున్నారు. గత నాలుగేళ్లలో పాడిపరిశ్రమ రెండింతలుగా వృద్ధి చెందిందన్నారు. రైతులకు భరోసా కలిప్తూ, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళుతున్నారని చెప్పారు. మళ్లీ ఇలాంటి పాలన చూడాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ త్యాగరాజులు, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, సంపత్, జయపాల్‌నాయుడు, బాబు, కుమార్, నంద, మణి, రామ్మూర్తి, ప్రభాకర్, ధర్మారెడ్డి, మనోహర్, హరినాథ్‌రెడ్డి, నాగేంద్ర, భాస్కర్‌నాయుడు, పరంధామయ్యనాయుడు, రంజన్, పీటర్, శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మత రాజకీయాలు మానుకోవాలి

- దానం చేస్తే నగదు పంపిణీ అంటారా
- మీడియాతో వైఎస్సార్‌సీపీ మైనారిటీ నాయకుల ధ్వజం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మైనారిటీ నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: రంజాన్ పర్వదినం నాడు స్థానిక ఈద్గాలో ప్రార్థనలపేరిట టీడీపీ అభ్యర్థి, నాయకులు మత రాజకీయాలు చేశారని వైఎస్సార్ సీపీ మైనారిటీ నాయకులు ఆరోపించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రార్థన అయ్యాక తమ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారని వివరించారు. అంతలో టీడీపీ నాయకులు మైక్ లాక్కోవడానికి యత్నించడం, ఖాజీని బెదిరించడం చేశారన్నారు. పండుగ పూట పేదలకు దానం చేస్తే దానిని నగదు పంపిణీ అని ఎల్లో మీడియాలో కథనాలు రాయడాన్ని ఖండించారు. ఐక్యంగా ఉన్న ముస్లింల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రచారం కోసం పాకులాడటం మానుకొని ప్రజాసేవ చేయడం టీడీపీ నాయకులు నేర్చుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగనన్న అన్ని విధాలుగా ముస్లింలకు అండగా నిలబడుతున్నారని చెప్పారు. స్థానికంగా విజయానందరెడ్డి షాదీమహాల్ అభివృద్ధికి సాయం చేయడం, రంజాన్‌తోఫా, పేదలకు తోపుడు బండ్లు ఇవ్వడం, మార్కెట్‌గేటు వదులుకోవడం వంటి సేవా కార్యక్రమాలు చేశారన్నారు. పలు సంవత్సరాలుగా ఆయన పండుగకు ఈద్గాకు వచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్నారని గుర్తుచేశారు. ఇన్ని సంవత్సరాలు ముస్లింల కష్టాలు పట్టని టీడీపీ నాయకులకు ఇప్పుడు తాము ఎందుకు గుర్తు వచ్చామని ప్రశ్నించారు. గతంలో ఇలాంటి సంఘటనలు జరగలేదని చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని తెలిసి, మద్యం తాగిన అల్లరి మూకలను పిలుచుకుని గందరగోళం సృష్టించారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మైనారిటీలకు చంద్రబాబు మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తు చేశారు. ఎల్లోమీడియాను అడ్డం పెట్టుకొని తప్పుడు వార్తలు రాస్తే సహించమని అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో వైఎస్సార్‌సీపీని గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ గఫార్‌ఖాన్, నాయకులు మహమ్మద్‌రఫీ, చాన్‌బాషా, మస్తాన్‌ఖాన్, షకీల్, రషీద్, గనీ, షఫీ, ఆరీఫ్, అప్సర్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ఫ్యామిలీ డాక్టర్ సేవలు



గుడిపాల: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనూష, తవణంపల్లె: వైద్య సేవలందిస్తున్న డాక్టర్ ప్రియాంక

గుడిపాల: మండలంలోని ఏఎల్‌పురంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ అనూష 62 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గర్భిణులు, బీపీ, మధుమేహ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి తగు సూచనలను ఇచ్చారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటి వద్ద మంచానికే పరిమితమైన రోగుల వద్దకు వెళ్లి వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శిరీష, సుధ, సుప్రియ పాల్గొన్నారు.

పేదల ఇంటి వద్దకే వైద్య సేవలు

తవణంపల్లె: పేదల ఇంటి వద్దకు వెళ్లి వైద్య సేవలందిస్తున్నామని తవణంపల్లె వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం మండలంలోని దిగువ తడకర, తెల్లగుండ్లపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ని ర్వహించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, సుగర్‌వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేయించి మందు లు, మాత్రలు పంపిణీ చేశారు. వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పాంకలో ఫ్యామిలీ డాక్టర్

మండలంలోని ఉప్పాంక, కృష్ణాపురంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలిచ్చారు. తర్వాత గర్భవతులు, బాలింతలు, బీపీ, సుగర్‌వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలు అందజేశారు. గర్భవతులు ఐరన్‌మాత్రలు వాడాలన్నారు. మంచి పౌష్టికాహారం, తాజా ఆకు కూరలు, కూరగాయలు తినాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రాజామణి, వైద్య బృందం పాల్గొన్నారు.

ఇంటర్‌లో సత్తా చాటిన విద్యా కుసుమాలు



పీసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మానస, నందిని




విద్యావికాస్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు, ఆర్‌కే కళాశాలలో విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు, పీఎస్‌ఎన్ వివేకానందలో సత్తా చాటిన విద్యార్థులు


శ్రీచైతన్యలో ప్రతిభ చూపిన విద్యార్థులు


వివేకానందలో విద్యార్థులకు అభినందనలు


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ లోకేష్

చిత్తూరు కలెక్టరేట్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో చిత్తూరు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. శుక్రవారం ఇంటర్మీడియట్ ఉన్నతాధికారులు ఫలితాలను విడుదల చేశారు. ఆయా కళాశాలల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్స్, కళాశాలల నిర్వాహకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

- నగరంలోని పీసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ అబ్దుల్ మజీద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో నందిని (సీఈసీ) 966 మార్కులు, మానస (ఎంపీసీ) 945 మార్కులు, మోగనాంభ (బైపీసీ) 943 మార్కులు సాధించారని తెలిపారు.
- నగరంలోని కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదుతువుతున్న పావని 899 మార్కులు సాధించినటుల ప్రిన్సిపల్ సయ్యద్ మౌలా తెలిపారు.
- నగరంలోని కృష్ణవేణి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో దేవిశ్రీ 921, బైపీసీలో రమ్య 920 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ గురుమూర్తి తెలిపారు.
- నగరంలోని కొంగారెడ్డిపల్లిలో ఉన్న విద్యావికాస్ జూనియర్ కళాశాలలో మౌనిక (ఎంపీసీ) 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచిందని కరస్పాండెంట్ ప్రకాష్‌చంద్రారెడ్డి తెలిపారు. ఇంకా దీపిక (ఎంపీసీ) 987, పల్లవి(బైపీసీ) 957, ఫిర్దాస్ (సీఈసీ) 922 మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజు, ఏఓ గోపి తదితరులు పాల్గొన్నారు.
- నగరంలోని మిట్టూరులో ఉన్న ఆర్‌కే జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ బద్రినారాయణ, ప్రిన్సిపల్ రమేష్ బాబు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో మౌనిక, సుస్మిత, హంసవేణి, దీక్షిత (ఎంపీసీ) 984 సాధించినట్లు వివరించారు. ఎంఈసీలో చేతన 980, తేజశ్విని 967, బైపీసీలో లోహిత ప్రియ 954 మార్కులు సాధించారన్నారు.
- నగరంలోని మురుగానపల్లి పీఎస్‌ఎన్ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ సత్యనారాయణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఏసీ.పవన్ 987, చాందిని, కీర్తిరెడ్డి 985, మొహమ్మద్ సఫాన్, చరిత్ 984, మోహిత్, ఆదర్శ కుమార్ 983 మార్కులు సాధించగా, బైపీసీలో మౌనికశ్రీ 974, సీఈసీలో సయ్యద్ మున్నా 923 మార్కులు సాధించారన్నారు. ఆ విద్యార్థులను ప్రిన్సిపల్ నాగరాజశెట్టి తదితరులు అభినందించారు.
- నగరంలోని గాంధీరోడ్డులో ఉన్న శ్రీ చైతన్య కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పవన్‌కుమార్ 987, బిందు 986, టెండెల్కర్‌రెడ్డి 984 మార్కులు సాధించారని ఆ కళాశాల ఏజీఎం ప్రసాద్, ప్రిన్సిపల్ శివకుమార్ వెల్లడించారు.
- నగరంలోని కామేశ్వర్‌నగర్‌లో ఉన్న వివేకానంద జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో తరుణ్‌కుమార్ 990, హర్షవర్ధన్ 986, పావని, సుధ 985, బైపీసీలో భవ్యశ్రీ 974, ఏంజెల్ 967, సీఈసీలో లక్ష్మీసాహితి 931, జశ్వంత్ 924 మార్కులు సాధించి ప్రతిభ చాటారని ఆ కళాశాల కరస్పాండెంట్‌లు మహేంద్రకుమార్, భాస్కర్‌నాయుడులు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సీఎస్‌ఆర్ ప్రతిభ

గుడిపాల: మండల కేంద్రంలోని సీఎస్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఫలితాల్లో ప్రతిభ చాటారని కరస్పాండెంట్ లోకేష్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో హరణి 980, జశ్వంతి 904 మార్కులు సాధించారని చెప్పారు. సీఈసీలో నీతూరెడ్డి 931, లహరి 918 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. వీరిని కరస్పాండెంట్ లోకేష్, ప్రిన్సిపల్ అభినందించారు.